# Visit of Prime Minister to Indonesia for the G20 Summit

November 10, 2022

## జీ20 సదస్సు కోసం ఇండోనేషియాలో ప్రధాన మంత్రి పర్యటన

నవంబర్ 10, 2022

1. ఇండోనేషియా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ జోకో విడోడో ఆహ్వానం మేరకు, 17వ జీ20 సదస్సులో పాల్గొనడం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నవంబర్ 14-16 తేదీల్లో ఇండోనేషియాలోని బాలిలో పర్యటించనున్నారు.

2. బాలి సదస్సు సందర్భంగా, "కలిసికట్టుగా కోలుకుందాం, పటిష్టంగా కోలుకుందాం" అనే థీమ్ ప్రకారం ప్రపంచ సమస్యలకు సంబంధించిన కీలక అంశాలపై జీ20 నాయకులు విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతారు. జీ20 సదస్సు అజెండాలో భాగంగా ఆహారం మరియు ఇంధన భద్రత; ఆరోగ్యం; అలాగే డిజిటల్ పరివర్తనపై మూడు వర్కింగ్ సెషన్‌లు జరుగుతాయి.

3. సదస్సు ముగింపు సెషన్‌లో, అధ్యక్షుడు విడోడో సూచనపూర్వకంగా జీ20 అధ్యక్ష పదవిని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి అందజేస్తారు. 2022 డిసెంబర్ 1న భారత్ అధికారికంగా జీ20 అధ్యక్ష బాధ్యతలను చేపడుతుంది.

4. సదస్సు సందర్భంగా, ప్రధాని ఇతర దేశాలకు చెందిన తన కొంతమంది సహచరులతో ద్వైపాక్షిక సమావేశాలు జరుపుతారు. ప్రధాని బాలిలోని భారతీయ కమ్యూనిటీని ఉద్దేశించి ప్రసంగిస్తారు అలాగే వారితో సంభాషిస్తారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 10, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.